ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -287 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం19 జనవరి 2025


# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
## స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్





**గుంటూరు,జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:**
స్వచ్ఛత అన్నది జీవితంలో భాగం కావాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుద్ధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు. మిగతాది 2లో...



2లో

# ఏపీతో కలిసి పని చేయడానికి సిద్ధం

కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తాం
: ఎన్ఐఎస్‌జీ చీఫ్ ఎగ్జిగ్యూటివ్ ఆఫీసర్ బన్సల్
ఆర్టీజీఎస్‌లో ప్రభుత్వాధికారులతో ఎన్ఐఎస్‌జీ అధికారుల సమావేశం
తక్కువ ఖర్చుతోనే ప్రభుత్వానికి కన్సల్టెన్సీ సర్వీసులు అందిస్తామని వెల్లడి



2లో

# కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి...

బీజేపీ-ఆమ్ ఆద్మీ పార్టీల మాటల యుద్ధం
ఎన్నికల ప్రచారం సమయంలో రాళ్ల దాడి
ఓటమి భయంతో బీజేపీ తమ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందన్న ఆమ్ ఆద్మీ
కేజ్రీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టిందన్న బీజేపీ

# తెలంగాణలో ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి

## రూ.3,500 కోట్ల పెట్టుబడికి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం




**హైదరాబాద్,జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:**తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

## సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ

మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం



# 65 లక్షల మందికి ఆస్తిహక్కుకార్డులు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ
ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:**
ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్ర్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్,మిగతాది 2లో...

## ప్రతినెలా మూడో శనివారం
# స్వచ్ఛ ఆంధ్ర కోసం



'స్వచ్ఛ ఆంధ్ర' కోసం అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కడప జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'ను సీఎం ప్రారంభించారు

మంచికోసం మైండ్‌సెట్ మార్చుకోవాలన్న చంద్రబాబు
మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' ప్రారంభం
లోకేశ్‌ను డిప్యూటి సిఎం చేయాలంటూ శ్రీనివాసరెడ్డి ప్రతిపాదన

2లో



ప్యాకేజీ ఇచ్చినంత మాత్రాన
# విశాఖ ఉక్కును ఉద్ధరించినట్లు కాదు



విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ఉద్దీపన ప్యాకేజి
ప్యాకేజితో ఒరిగేదేమీ లేదన్న షర్మిల
సెయిల్ లో విలీనం, సొంత గనులు కేటాయిస్తేనే నిజమైన పరిష్కారమని వెల్లడి

2లో

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు' అని పవన్ అన్నారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

(మొదటి పేజి తరువాయి)

మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్ట్యా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్యాకేజీ ఇచ్చినంత మాత్రాన విశాఖ ఉక్కును ఉద్ధరించినట్లు కాదు: షర్మిల

**జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:**
వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ఉద్దీపన ప్యాకేజి ప్రకటించడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ఇచ్చినంత మాత్రాన విశాఖ ఉక్కును ఉద్ధరించినట్లు కాదని, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని గౌరవించినట్టు కాదని సూటిగా విమర్శించారు. ఆ ప్యాకేజితో ఒరిగేదేమీ లేదని, ప్లాంట్ ఆర్థిక కష్టాలు గట్టెక్కలేదని పేర్కొన్నారు. ఇది తాత్కాలిక ఉపశమనం తప్ప, శాశ్వత పరిష్కారం ఎంతమాత్రం కాదని షర్మిల స్పష్టం చేశారు.
"విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సెయిల్ లో విలీనం చేయడమే శాశ్వత పరిష్కారం. విశాఖ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించడమే అసలైన పరిష్కారం. ప్లాంట్ సామర్థ్యాన్ని 20 మిలియన్ టన్నులకు విస్తరించినప్పుడే ఉక్కు సంకల్పం నెరవేరినట్టు లెక్క. ఇవేమీ పట్టించుకోకుండా రెండేళ్లలో విశాఖ ఉక్కును నెంబర్ వన్ గా నిలబెడతామనడం ఆంధ్రుల చెవుల్లో కేంద్రం మరోసారి పూలు పెట్టినట్టుగానే భావించాలి" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

# తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

## దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి



**హైదరాబాద్,జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:** ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷-డ్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

# ఏపీతో కలిసి పని చేయడానికి సిద్ధం

## ఎన్ఐఎస్‌జీ చీఫ్ ఎగ్జిగ్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ బన్సల్



**జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పని చేయడానికి తాము ఎంతో ఆసక్తితో ఉన్నామని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నెన్స్ (ఎన్ఐఎస్‌జీ) సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ బన్సల్ అన్నారు. ప్రభుత్వ శాఖలకు కావాల్సిన సాంకేతిక సహకారం అందించడానికి తాము సుముఖంగా ఉన్నామన్నారు. శుక్రవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)లో ఎన్ఐఎస్‌జీ సంస్థ ప్రతినిధుల బృందం రాష్ట్ర ప్రభుత్వాధికారులతో సమావేశమైంది. ఈ సందర్భంగా రాజీవ్ బన్సల్ మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నెన్స్ సంస్థ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల్లో చేపడుతున్న వివిధ కార్యకలాపాల గురించి వివరించారు. ఆయా రాష్ట్రాలకు వారి అవసరాలను బట్టి ఈ-గవర్నెన్స్, స్ట్రాటజీ ప్లానింగ్, డిజైనింగ్ తదితర రంగాల్లో సహకారం అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో వస్తున్న సరికొత్త టెక్నాలజీలను ప్రభుత్వాలు సమర్ధవంతంగా వినియోగించుకోవడానికి అవసరమైన సహకారం తాము అందిస్తామని చెప్పారు. తమది ఎలాంటి లాభాపేక్ష లేనటువంటి సంస్థని తెలిపారు. తక్కువ ఖర్చుతోనే ప్రభుత్వానికి తాము కన్సల్టెన్సీ సర్వీసులు అందిస్తామన్నారు. గత రెండు దశాబ్దాలలో తమ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. 30 వేల మందికి పైగా వివిధ స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ కల్పించామని, 200లకుపైగా ప్రాజెక్టలను వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ తమ సంస్థకు మొట్టమొదటి ప్రమోటర్‌గా పనిచేసిందనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో మరింత దృఢమైన భాగస్వామ్యం ఏర్పరచుకుని ఏపీ ప్రభుత్వంలో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహించాలని, ఏపీ ప్రభుత్వానికి కావాల్సిన సాంకేతిక సహకారం అందించాలని తమ సంస్థ ఎదురు చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా రూపొందించిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో కూడా కావాల్సిన సాంకేతిక సహకారం అందించడానికి తాము ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్ఐఎస్‌జీతో కలిసి పనిచేయడానికి సుముఖంగా ఉందన్నారు. ప్రభుత్వ శాఖలు తమ కార్యకలాపాలు అమలు చేసే సందర్భంలో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అవసరమని, ఆ దిశగా ఈ సంస్థ సహకారం అందించాలని కోరారు. పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే డీప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదితర రంగాలపై చాలా చురుగ్గా పనిచేస్తోందని, ఈ దిశగా ఎన్ఐఎస్టీ సహకారం కూడా తీసుకుంటామన్నారు.
ఐటీ కార్యదర్శి ఎన్ యువరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో అమరావతిలో కూడా ఎన్ఐఎస్టీ ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకుంటే సముచితంగా ఉంటుందని సూచించగా దానికి ఆ సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. తొలుత ఎన్ఐఎస్‌టీ ప్రతినిధుల బృందానికి ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేశ్ కుమార్ స్వాగతం పలికారు.

# ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం

**కడప,జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:**
ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కోసం పని చేయాలని సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తరతరాలుగా వస్తున్న అలవాట్లు త్వరగా పోవు. మంచి అలవాట్లు పాటించేందుకు చాలా సమయం పడుతుంది. చెడు ఆలోచనలు, చెడు పనులు చేయకుండా మన మైండ్‌ను నిత్యం మనమే కంట్రోల్ చేయాలి. ఇల్లు, పరిసరాలు బాగుంటేనే మంచి ఆలోచనలు వస్తాయి. ఆహ్లాదకర వాతావరణం ఉంటేనే ఏదైనా సాధించగలం. పని ప్రాంతాన్ని కూడా అందరూ శుభ్రంగా ఉంచుకోవాలని సీఎం సూచించారు. 'స్వచ్ఛ ఆంధ్ర' కోసం అందరూ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కడప జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'మన దేశం పరిశుభ్రంగా ఉండాలని గాంధీజీ తపించారు. ప్రధాని మోదీ సారథ్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టాం. పారిశుద్ధ్య సాధన దిశగా దేశ ప్రజలంతా చేతులు కలపాలి. జపాన్‌లో రోడ్లు కూడా ఎంతో పరిశుభ్రంగా ఉంటాయి. అక్కడ కాగితం కూడా జేబులో పెట్టుకుని ఇంట్లోని చెత్తబుట్టలో వేస్తారు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్తను రోడ్డుపై పోస్తున్నాం. గతంలో ఏ ఊరు వెళ్లినా చెత్తాచెదారం కనిపించేది. గ్రామాల్లో మహిళల పరిస్థితి చూసి ఎంతో బాధపడే వాడిని. ఆరోజుల్లో వంట చేయడం మహిళలకు నరకంగా ఉండేది. దీపం కార్యక్రమం కింద ఆనాడు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. ఇప్పుడు దీపం-2 కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆరోజు మేం ఇచ్చిన నివేదిక మేరకు స్వచ్ఛభారత్ కార్పొరేషన్ తెచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం సేవకులుగా పనిచేస్తామని చాలా మంది వచ్చారు. సమాజహితం కోసం కష్టపడేవారిని మనమంతా గుర్తించాలి.మైదుకూరులో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాం అని అన్నారు. ఇదిలావుంటే విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి లోకేశ్‌ని ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమోట్ చేయాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మైదుకూరు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆయన కోరారు. రాష్ట్రాభివృద్ధి కోసం లోకేశ్ చేస్తున్న కృషిని గుర్తించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. అన్ని రకాలుగా యువతను పోత్సహించే విధంగా ఐటీ, పారిశ్రామిక రంగాలకు చెందిన అనేక పరిశ్రమలను ఏపీకి తెచ్చేందుకు లోకేశ్ విశేష కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్‌ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలంటూ సీఎం చంద్రబాబు ఎదుట శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనలు పెట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నదుల అనుసంధానం ద్వారా కరవు రహిత రాష్ట్రంగా ఆంధప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఏపీ జీవనాడని, రెండేళ్లల్లో దాన్ని పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాయలసీమకు గోదావరి నీటిని తీసుకువస్తామని, సీమ రైతులు మీసం తిప్పేలా చేస్తానని సీఎం చెప్పారు. వేంకటేశ్వరస్వామి పాదాల వరకూ గోదావరి నీటిని తీసుకువస్తామని, బనకచర్లకు నీళ్ల తీసుకురావడం తన జీవిత ఆశయమని చంద్రబాబు చెప్పుకొచ్చారు. కడప స్టీల్‌ప÷-లాంట్, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ త్వరలోనే పూర్తి చేసి ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. జనవరి చివరికల్లా వాట్సాప్ గవరెన్స్ తీసుకొస్తామని, గండికోటను టూరిజం హబ్‌గా చేస్తామని తెలిపారు.

# పెంచి పోషించిన ఉగ్రవాదమే పాక్‌ను దహిస్తోంది

## సీమాందర ఉగ్రవాదం ఇప్పుడు శాపంగా మారింది
## పాకిస్థాన్‌పై మండిపడ్డ విదేశాంగ మంత్రి జైశంకర్



**ముంబయిజనవరి 18 రిపబ్లిక్ న్యూస్:**తాను పెంచి పోషించిన ఉగ్రవాదమే ఇప్పుడు క్యాన్సర్‌లా దహించి వేస్తోందని పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్.. దాయాదిపై విమర్శలు గుప్పించారు. ' మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకీ ప్రవేశిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్నాయి.' అని జైశంకర్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు.భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.

# కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి...

## బీజేపీ-ఆమ్ ఆద్మీ పార్టీల మాటల యుద్ధం



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి జరిగింది. ఆయన ఈరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయన కారుపై రాళ్లను విసిరారు. రాళ్ల దాడిపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది.
బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ వేదికగా విమర్శించింది. ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఆ పార్టీ ఆందోళనకు గురవుతోందన్నారు. అందుకే కేజ్రీవాల్ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించింది. కేజ్రీవాల్ ప్రచారం చేస్తుండగా బీజేపీకి చెందిన కొందరు కాన్వాయ్‌పై రాళ్లు రువ్వారని వెల్లడించింది. ఇలాంటి చర్యలకు ఆమ్ ఆద్మీ పార్టీ భయపడదని స్పష్టం చేసింది. ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారని, ఇందుకు సంబంధించి రాళ్ల దాడి వీడియోను ఆమ్ ఆద్మీ పార్టీ పోస్ట్ చేసింది.
ఈ ఘటనపై బీజేపీ కూడా స్పందించింది. కేజ్రీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టిందని, వీరిని ఆసుపత్రికి తరలించినట్లు బీజేపీ నేత పర్వేశ్ వర్మ తెలిపారు. కేజ్రీవాల్ ముందున్న ఓటమిని గురించి ఆలోచిస్తూ ప్రజల ప్రాణాలకు ఉన్న విలువను కూడా మరిచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులను కలిసేందుకు తాను ఆసుపత్రికి వెళుతున్నానన్నారు.

# ఎం.పి కార్యాలయంలో ఘనంగా ఎన్.టి.ఆర్ వర్ధంతి వేడుకలు

## ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు 29 వ వర్ధంతి వేడుకలను కర్నూలు ఎం.పి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు... ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎం.పి బస్తిపాటి నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సంధర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడు ఎన్. టి.రామారావు భారతరత్న ఇవ్వాలని కోరారు. పార్టీ స్థాపించి కేవలం 9 నెలలలోనే అధికారం చేపట్టిన ఘనత ఎన్. టి.ఆర్ కే దక్కతుందన్నారు.. ఎన్. టి.ఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో రూ. 2కి కిలో బియ్యం, గృహ పథకం, ఫించన్లు, ఉచిత కరెంటు, ఆస్తిలో స్త్రీ పురుషులకు సమాన హక్కు లాంటి ఎన్నో పథకాలు తీసుకొచ్చి పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు. నందమూరి తారకరామారావు బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా పెద్ద పీట వెయ్యడంతోనే బీ.సి సామాజిక వర్గానికి చెందిన తాను నేడు ఎం.పి గా ఉన్నానన్నారు.. ఎన్.టి.ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నారని ఎం.పి నాగరాజు తెలిపారు...అంతకు ముందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్.టి.ఆర్ వర్ధంతి వేడుకల్లో ఎం.పి నాగరాజు పాల్గొన్నారు..ర

# ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు





**కర్నూలు ప్రతినిధి జనవరి 18(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో పారిశుధ్యం లోపించకుండా పనులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అశోక్ నగర్, నెహ్రూ నగర్, బి.క్యాంపు, కొత్తపేట, ఎన్.ఆర్. పేట్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీలు చేశారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి తనిఖీదారులు అందుబాటులో ఉంటూ, తరచూ పనులను పరిశీలించాలని సూచించారు. పారిశుధ్యానికి సంబంధించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ముందుగానే అవసరమైన చర్యలు చేపడుతూనే ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య తనిఖీదారుడు అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

## ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపడుతోందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మండల పరిష్యత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో పరిసరాలను శుభ్రం చేశారు..ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ అందరు తమ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కలిపించేందుకు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీలో ఎం.పి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, చిత్తూరు నందు క్యాంపస్ రిక్యూట్మెంటు

తిరుపతి.: ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్) ఐ.టి.ఐ.పాస్ మరియు అప్రెంటిస్ పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, చిత్తూరు నందు తేది. 22-01-2025న క్యాంపస్ రిక్యూట్మెంటు నిర్వహించబడును. ఇందులో అమరరాజ గ్రూప్ ఆఫ్ కంపెన్సీ, తిరుపతి వారు పాల్గొనెదరు. జీతం నెలకు రు.21000/- తో పాటు బస్సు సౌకర్యం, బోజనం, వసతి మరియు పియఫ్, గ్రాట్యుటీ చెల్లించెదరు. కావున ఆసక్తి గల అభ్యర్థులు తేది.22-01-2025న ఉదయం 10-00 గంటలకు తమ సర్టిఫికెట్స్ (యస్.యస్.సి., ఐ.టి.ఐ, అప్రెంటిస్, ఆధార్ కార్డు, రెండు ఫోటోలు మరియు ఇతర సర్టిఫికెట్స్)తో హాజరు కావలెను. మరిన్ని వివరములకు శ్రీమతి వి. శ్రీలక్ష్మి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, తిరుపతి వారిని లేక అప్రెంటిస్ సలహాదార్లు (సెల్ నెం.9550722922, 9441647174) వారిని సంప్రదించవలెను.



DCC BANK KURNOOL

THE DISTRICT CO-OPERATIVE CENTRAL BANK LTD
Door.No.46-1-C, Budhawarpeta, Opp: Govt. Regional Eye Hospital
KURNOOL – 518 002
E.Mail : ceo.krnl@kurnooldccb.com Fax No.08518-255510
Telephone No.( STD CODE No:08518) 255342,255730,649414

RECRUITMENT NOTIFICATION

Applications are invited for appointment to the post of Staff Assistant /Clerks' in The District Cooperative Central Bank Ltd., Kurnool.

| | |
|---|---|
| Opening Date for ON-LINE Registration of application | 08.01.2025 |
| Closing date for ON-LINE Registration application | 22.01.2025 |
| Last date for payment of online application fee | 22.01.2025 |
| Tentative date of on-line test | February 2025 |

1. VACANCIES:
Break up of vacancies for the post of Staff Assistants:

| | OC | | BC-A | | BC-B | | BC-C | | BC-D | | BC-E | | SC | | ST | | PC | | EXS | | TOTAL | | Grand Total |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | G | W | G | W | G | W | G | W | G | W | G | W | G | W | G | W | G | W | G | W | G | W | |
| Open | 6 | 9 | 2 | 1 | 1 | 1 | 0 | 1 | 1 | 2 | 0 | 1 | 4 | 2 | 1 | 1 | 1 | 1 | 1 | 1 | 17 | 20 | 37 |
| For PACS | 8 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 0 | 1 | 0 | 0 | 0 | 1 | 1 | 1 | 0 | 0 | 0 | 0 | 0 | 12 | 1 | 13 |
| Total | 14 | 9 | 3 | 1 | 1 | 1 | 0 | 1 | 2 | 2 | 0 | 1 | 5 | 3 | 2 | 1 | 1 | 1 | 1 | 1 | 29 | 21 | 50 |

Abbreviations stand for: (OC – Open Competition; BC – Backward Classes; SC – Scheduled Caste; ST – Scheduled Tribe; PC – Physically Challenged; EXS – Ex-servicemen; VI – Visually impaired; HI

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్నిట్యూట్ కు తనిఖీ చేసిన

## (అడిషనల్) డీఎంఈ డా.వెంకటేశ్వరరావు సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు







**కర్నూలు ప్రతినిధి జనవరి 17 ( రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణ బాబు ఐఏఎస్, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ఎపి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అడిషనల్) డీఎంఈ డా.వెంకటేశ్వరరావు స్టేట్ క్యాన్సర్ ఇన్నిట్యూట్ లో పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం స్టేట్ క్యాన్సర్ ఇన్నిట్యూట్ లో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అమలు అయ్యే విధంగా చూడాలన్నారు. హెచ్వోడీలతో సమావేశం నిర్వహించారు అత్యవసర విభాగానికి సీఎంవోలతోపాటు మిగతా సిబ్బందిని కేటాయించాలని అన్నారు. ఆసుపత్రి వైద్యులు ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు వైద్యులు పని వేళల్లో కచ్చితంగా ఆసుపత్రులో ఉండాలన్నారు. స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రి సత్వర ప్రారంభనానికి అన్ని విభాగాధిపతులతో సమావేశమయ్యి ఫిబ్రవరి మొదటి వారంలో అన్ని హంగులతో ప్రారంభించడానికి క్యాన్సర్ నివారణ మరియు దిశా నిర్దేశం ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన ఆక్సిజన్, సివిల్, పరికరాలు మరియు వైద్య అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఆసుపత్రికి అత్యవసరమైన సహకారములు మరియు వైద్య పరికరాలకై సత్వర ఆదేశాలకు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య కళాశాల ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ, REH సూపరింటెండెంట్, డా.పృథ్వి వెంకటేష్, డిప్యూటీ సూపరింటెండెంట్, డా.సీతారామయ్య, డా.శ్రీరాములు,సీఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, డా. హేమనలిని, అడ్మినిస్ట్రేటర్, పి.సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నాగాంజన్, డా.కిరణ్ కుమార్, పలు విభాగపు వైద్యులు, డా.రామ్ శివ నాయక్, డా.ఇక్బాల్ హుస్సేన్, డా.శ్రీనివాసులు, డా.మాధవి శ్యామల, డా.లక్ష్మీ బయి, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ, శివకుమార్, ఆసుపత్రి ఎడి, రమేష్ బాబు మరియు కేఎంసి ఎడి, అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

## మాన సిక అనారోగ్యం ఉన్న వ్యక్తుల మరియు పిల్లల స్నేహ పూర్వక న్యాయ సేవల పై

# న్యాయవాదులకు, ప్యారా లీగల్ వాలంటీర్ శిక్షణ కార్యక్రమము

## గౌరవ నల్సా పథకములపై న్యాయ సేవల సభ్యులకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్





**కర్నూలు ప్రతినిధి జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:** గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు శనివారం ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల ప్యానెల్ న్యాయవాదులకు మరియు ప్యారా లీగల్ వాలంటీర్లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ భవనం లో శిక్షణను జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు జి.కభర్ది ప్రారంభించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు గౌరవ జి.కభర్ది మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 ను ప్రజలకోసం ప్రవేశపెట్టారని తెలియజేశారు. తదనంతరము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ ఏం.వెంకట హరినాథ్ స్పెషల్ జోనల్ పోలీస్ యూనిట్, సపోర్ట్ పర్సన్స్ గార్డియన్ మరియు వార్డ్ యాక్ట్, బాలల మరియు కౌమార లేబర్ చట్టం 1986, బాలల హక్కుల పరిరక్షణ చట్టం 2005, పిల్లల నిషేధ వివాహ చట్టం 2006 బాల్య న్యాయ చట్టం 2015 ఉచిత మరియు నిర్బంధ విద్య కోసం పిల్లల హక్కు చట్టం 2009 లైంగిక నేరాల నుంచి పిల్లల సంరక్షణ చట్టం 2012 పిల్లల కోసం జాతీయ విధానం 2013 మిషన్ వాత్సల్య పథకం 2022 మోడల్ పోస్టర్ కేర్ మార్గదర్శకాలు 2024 పథకం కింద చర్యలు, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు న్యాయ సేవలు న్యాయ సేవలు ప్రదాతలు మరియు సంస్థల బాధ్యతలు మొదలుగు వాటి పై కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలంటీర్స్ కు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.మనోహర మరియు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.శివరామచంద్ర రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటి మెంబర్ కె. వెంకట రామనయ్య, అసిస్టెంట్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ రేవతి జ్యోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు 12వ పిఆర్సి నియమించి ఐ ఆర్ ను ప్రకటించాలి

## ముఖ్యమంత్రి కు ఆప్టా వినతి.





**కర్నూలు ప్రతినిధి జనవరి18(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) 2025 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు తమ క్యాంప్ ఆఫీసులో ఉండవెల్లి నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆప్టారాష్ట్ర అధ్యక్షులు ఏ జి ఎస్ గణపతి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు రాష్ట్ర సహాధ్యక్షులు ఎంజి మహది మరియు కర్నూలు జిల్లా నాయకులు ఆర్ సేవా లాల్ నాయక్, ఎం మధుసూధన రెడ్డి హాజరైనారు. సందర్భంగా ముఖ్యమంత్రి తక్షణమే ఉద్యోగులకు పిఆర్సి కమిటి నియమించి ఐ.ఆర్ ప్రకటించాలని అలాగే ఇప్పటివరకు ఉద్యోగులకు బాకీ ఉన్న 35000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లించాలని కోరడమైనది. అందుకు ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందిస్తు వీలైనంత త్వరగా ఉద్యోగ మరియు ఉపాధ్యాయులకు సంబందించిన అన్ని బకాయిలు చెల్లిస్తాం అని తెలియ చేసారు. ఉపాధ్యాయ శాసన మండలి(%మీాజ%)ఎన్నికల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ లకు ఓటు హక్కు కల్పించే చర్యలు తీసుకోవాలి అని కోరగా ముఖ్య మంత్రి వర్యులు ఖచ్చితంగా పరిశీలిస్తాం హామీ ఇవ్వడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో ప్రతి 20 మందికి ఒక ఉపాధ్యాయుడిని 21 మంది దాటితే రెండో ఉపాధ్యాయుని ఉండేలాగా నిర్ణయం తీసుకోమని, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 100 దాటినచో అక్కడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోస్టులు క్రియేట్ చేయాలని మరియు ఆ పాఠశాలకు ఒక వ్యాయామ ఉపాధ్యాయుడిని పిఈటి నియమించాలని , ఉద్యోగుల బదిలీల చట్టంలో మినిమం జీరో సర్వీసును అనుమతించాలని మరియు సమగ్ర శిక్ష లో పని చేసే ఉద్యోగులకు డి ఎస్ సి యందు ప్రాధాన్యత మార్కులు కేటాయింపు చేయాలి అని లేఖ ద్వారా ముఖ్య మంత్రి కోరడం తెలిపారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛత దివస్






**కర్నూలు ప్రతినిధి జనవరి18.(రిపబ్లిక్ న్యూస్):** వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం కర్నూలు నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ %ూ%. శాంతికళ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమం లో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం - చేయించడం జరిగినది. సందందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ మిషన్ లో బాగంగా ప్రతి నెలా మూడవ శనివారాన్ని "స్వచ్ఛత దివస్" గా పరిగణిస్తూ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు హెల్త్ అండ్ వేల్నేన్స్ సెంటర్స్ నందు ఈ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తదుపరి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ - చేయించారు. ఈ కార్యక్రమంలో DIO డాక్టర్ నాగప్రసాద్ కార్యాలయ పరిపాలన అధికారి అరుణ, RBSK PO శైలేష్ కుమార్, డెమో శ్రీనివాసులు, SO హేమసుందరం, DPHNO అన్నపూర్ణమ్మ, డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి, AMO చంద్రసేకర్, డిస్ట్రిక్ట్ ఎపిడమాలజిస్ట్ వేణుగోపాల్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పద్మావతి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు కోసం జీవించిన మహానుభావుడు ఎన్ టి ఆర్

## మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి





**మంత్రాలయం జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:** అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటాన్ని ఊరేగింపు తో యన్ టి ఆర్ జోహార్ అంటూ ర్యాలీ వెళ్లి నీరుపేదలకు బ్రెడ్ లు, పండ్లు పంపిణీ చేశారు.దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు కోసం జీవించిన మహానుభావుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో మండల కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ,ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్ టి ఆర్ చేసిన సేవలు కోనియాడుతు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ తోనే అనాటి నుండి ఇప్పటి వరకు దేశ రాజకీయాల్లో ఉన్నతమైన పార్టీ ఉండడం తెలుగుదేశం పార్టీ లో మేం కూడా భాగ్య స్వాములు కావడం సంతోషంగా ఉంది అని తెలుగుదేశం పార్టీ నాయకత్వం లోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుంది అన్నారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటాన్ని ఊరేగింపు జోహార్ యన్ టి ఆర్ అంటు ర్యాలీ వెళ్లి రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర నీరుపేదలకు బ్రెడ్ లు, పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి యల్లారెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి,యువ నాయకులు మాధవరం క్రిష్ణా మోహన్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, పవన్ కూమార్,మైనార్టీ జిల్లా కార్యదర్శి వగరూరు అబ్దుల్ సాబ్, తిమ్మాపురం కేశన్న,బిసి సెల్ జిల్లా కార్యదర్శి వట్టేప్ప గారి నరసింహులు, చెట్నపల్లి తిక్క స్వామి గౌడ్, రామకృష్ణ, హనుమంతు,జిల్లా యస్ సి సెల్ కార్యదర్శి యోబు,సుంకేశ్వరి దేవదాసు,సూగురు సుజ్ఞాన్నం ,చెట్నపల్లి రవి,ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు,జాలవాడి ముని, హనుమంతు, టి యన్ యస్ ఎఫ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రకాష్, రామకృష్ణ, దస్తగిరి ,తదితరులు పాల్గొన్నారు

# మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలు

## - జి పి ఆర్ ట్రస్ట్ వారిచే వితరణ

### కృతజ్ఞతలు..తెలిపిన డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి

(గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు,ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు.

**కర్నూలు ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్)** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కర్నూలు జిల్లాలోని పుల్లారెడ్డి స్వీట్స్ అంటే తెలియని ఎవరు ఉండరు.. దానిని స్థాపించినది గుణంపల్లి పుల్లారెడ్డి ఆయన స్వతహాగా చదువుకోనప్పటికీ ఆయనకు చదువు అంటే చాలా ఇష్టం. విద్యార్థులకు సహాయం చేయాలి అంటే ఎంతో ఇష్టం.. ఎన్నో ఇంజనీరింగ్ కాలేజీలు డెంటల్ కాలేజీలు ఫార్మసీ కాలేజీలను ఆయన స్థాపించారు.. ఆయన ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలులో పీడియాట్రిక్ బ్లాకును మరియు శ్యాలమ్మ సత్రాన్ని కూడా ప్రారంభించారు.. ప్రారంభించిన ట్రస్టును వారి కుమారులు రాఘవరెడ్డి మరియు ఏకాంబర రెడ్డి, దానిని కొనసాగిస్తూ ఆ ఉపకార వేతనాలను 2008 వ సంవత్సరం నుంచి కొనసాగిస్తూనే ఉన్నారు.. అది ప్రతి ఏటా నూరు మంది ఇస్తూ ఇప్పుడు 200 మంది వరకు ఇస్తూనే ఉన్నారు.. ఒకప్పుడు సంవత్సరానికి 7 లక్షల నుంచి ప్రారంభమైన ఇప్పుడు దాదాపు 77 లక్షల దాకా ఇస్తున్నారు.. ఇప్పటివరకు 5.93 కోట్ల సొమ్మును 2,963 మంది విద్యార్థులకు ఉపకార వేతనంగా వితరణ చేసారు. ప్రతి సంవత్సరము 200 మందికి మెరిట్ లో ఇంటర్ మరియు డిగ్రీ పాసైన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ ట్రస్ట్ తరపున ప్రోత్సాహకంగా ఇస్తూ ఉంటారు..ఈ ఫంక్షన్కు నేను ముఖ్యఅతిథిగా వెళ్లి ఆ విద్యార్థులకు బాగా చదువుకోవాలని వారి కర్తవ్యాన్ని బోధిస్తూ ఉపకార వేతనాలను అందించడం జరిగింది... చాలామంది తాము దానం చేసినాము అని చెప్పుకోవడానికి గొప్పలు



చెప్పుకోవడానికి దానం చేస్తారు.. కానీ పుల్లారెడ్డి సంస్థ వారు తాము చేసిన మంచి పనిని కానీ దానాలను కానీ ఒక చేతిది మరొక చేతికి తెలియకుండా చేస్తూ ఉంటారు..అంతేకాకుండా తైత్తిరీయరి ఉపనిషత్తులో చెప్పినట్లు.శ్రద్ధయాదేయం అశ్రద్ధయా దేయం శ్రియా దేయం హ్రియా దేయం భియా దేయం సంవిదా దేయం-అనే ఉపనిషత్తుల సూత్రాన్ని పాటిస్తూ ఏ పని చేసినా కానీ ఏ పుణ్యకార్యాలు చేసినా కానీ చాలా శ్రద్ధగా ఎంతో ఆనందంగా సంతోషంగా వాళ్ళ చందాలు ఇవ్వడం లో కానీ విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం లో గాని ఎంతో సంతోషంతో ఇస్తారు.. అలా చేసినప్పుడే వారికి జీవితాలకు ధన్యత లభిస్తుంది.ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ముఖ్య అతిథిగా పిలిచి విద్యార్థులకు సందేశం ఇచ్చి వారికి ఉపకార వేతనాలు ఇవ్వడానికి నన్ను ఆహ్వానించినందుకు పుల్లారెడ్డి ట్రస్ట్ యొక్క మేనేజింగ్ ట్రస్టీలు మరియు వారి కుమారులు అయినటువంటి రాఘవ రెడ్డి , ఏకాంబర రెడ్డి మరియు సుబ్బారెడ్డి మరియు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస రెడ్డి

# హెచ్ఆర్పిసిఐ లో ఆయా విభాగాల జిల్లా చైర్మన్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ

## - మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

## - హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ ఆర్ కె కంబగిరి స్వామి







**కర్నూలు ప్రతినిధి జనవరి18 (రిపబ్లిక్ న్యూస్:)** మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని కర్నూలు లోని హెచ్ఆర్పిసిఐ సంస్థ కార్యాలయం నందు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా జిల్లా సభ్యుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హెచ్ఆర్పిసిఐ నేషనల్ చైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి గారు పాల్గొన్నారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సభ్యులకు మానవ హక్కుల పరిరక్షణ ద్యేయంగా విధులు నిర్వహించాలని అవగాహన కల్పించారు అదేవిధంగా హ్యూమన్ రైట్స్ ఎడ్యుకేషనల్ మరియు పబ్లిక్ రిలేషన్ సెల్ కర్నూలు జిల్లా చైర్మన్ గా కె .అయ్యన్న హ్యూమన్ రైట్స్ మహిళా సెల్ నంద్యాల జిల్లా వైస్ చైర్మన్ గా హ్యూమన్ రైట్స్ మహిళా విభాగం బేతంచెర్ల మండల చైర్మన్ గా రేణుక గారిని నేషనల్ చైర్మన్ ఆర్ కె కంబగిరి స్వామి ఆధ్వర్యంలో పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ బీసీ సెల్ కడప జిల్లా చైర్మన్ ఎస్ విజయ్ గారు హ్యూమన్ రైట్స్ మెంబర్స్ వాలంటరీస్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నియమకమున కై అర్హులైన స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

## పి. నిర్మల మహిళా మరియు శిశు సంక్షేమం జిల్లా మరియు సాధికారిత అధికారి,కర్నూలు

**కర్నూలు ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూల్ జిల్లా పరిధి లో 9 ఐసిడియస్ ప్రాజెక్ట్ ల లో ని 15 మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలు, 106 అంగన్వాడీ ఆయాలు నియమకమున కై అర్హులైన స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అంగన్వాడీ కార్యకర్త పోస్టునకు 10 వ తరగతి పాసై మరియు అంగన్వాడీ ఆయా పోస్టునకు 7 వ తరగతి కావలెను. వయస్సు 1.7.2024 నాటికి 21 సం. నిండి 35సం.లోపు ఉండవలెను. పెళ్లి అయి అదే ఉండవలెను. నియామకముల పాటించబడుతుంది. ఖాళీల గ్రామములో రూల్ నివసించువారై రిజర్వేషన్ సి. డి. పి. ఒ ఆఫ్ సంభందిత పాసు వివరాలకు కార్యాలయములో సంప్రదించవలెను మరియు వారి కార్యాలయము నోటీస్ బోర్డు నందు చూసుకోగలరు. మరిన్ని విషయాలకు, పూర్తి నోటిఫికేషన్ కొరకు సంబంధిత సి.డి.పి. ఒ / జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి మరియు సాధికరిత సంప్రదించవచ్చును. కాపీలను (సెల్ఫ్ అధికారణి కర్నూల్ దరఖాస్తు వెంట అటెస్టేషన్ వారి కార్యాలయాలను ధృవ పత్రములు జిరాక్స్ చేయవలెను) జత పరచి సంబంధిత సంబంధిత సి.డి.పి.ఒ, ఐ. సి. డి. యస్ కార్యాలయము లో 20.01.2025, 28.01.2025 కార్యాలయము పనిదినాలలో మరియు కార్యాలయము సమయం లో సమర్పించవలెను.

# సాహిత్య చరిత్రలో సాహితీ ప్రవంతిది చారిత్రక అధ్యాయం

**- తెలకపల్లి రవి**

**చారిత్రక నవల చతురిక ఆవిష్కరణ సాహితీ ప్రవంతి కార్యాలయాన్ని ప్రారంభించిన చంద్రశేఖర్ కల్కూర**





**కర్నూలు ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్)** తెలుగు సాహిత్య చరిత్రలో సాహితీ ప్రవంతిది చారిత్రక అధ్యాయమని, ప్రగతిశీలసాహిత్యాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో విశేషమైనకృషి చేస్తుందని ప్రసిద్ధజర్నలిస్ట్, సాహితీప్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లిరవి అన్నారు. తెలకపల్లి నరసింహయ్య 6వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన నివాసాన్ని సాహితీప్రవంతి ప్రాంతీయ కార్యాలయంగా శనివారం ఉదయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 108 సంవత్సరాల క్రితం అనగా 1917లో కర్నూల్లో అచ్చయిన ఉయ్యాలవాడ రామచంద్రారావు చతురిక నవలను ప్రచురించి వెలువరించారు. ఈ పుస్తకాన్ని గాడిచర్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చంద్రశేఖర కల్కూర ఆవిష్కరించారు. అంతకుముందు ప్రాంతీయ కార్యాలయాన్ని సైతం కల్కూర రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ చారిత్రక నవలను తన పరిశోధనలో భాగంగా తెలకపల్లిరవి తీసుకువచ్చారు. అనంతరం జరిగిన పుస్తకావిష్కరణ సభకు సాహితీప్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగారమోహన్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ముందుగా కామ్రేడ్ తెలకపల్లి నరసింహయ్య చిత్రపటానికి అతిథులు వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఆవిష్కర్త మాట్లాడుతూ సాహిత్యచరిత్రలో కర్నూలు ప్రాంతానికి విశిష్టమైన స్థానం ఉందని ఎంతో మంది చారిత్రక పరిశోధకులు స్వరాజ్యానికంటే ముందు ఆనాటి సమాజానికి గొప్ప సాహిత్యాన్ని అందించారని, అందులో వనంశంకరశర్మ ,గాడిచర్ల సర్వోత్తమరావు ప్రముఖులని అన్నారు. తెలకపల్లిరవి మాట్లాడుతూ 1917లో కర్నూల్లో ముద్రితమై పరిశోధనల చరిత్ర కెక్కని నవల చతురిక అని అన్నారు. కర్నూలు కేంద్రంగా అనేక సాహిత్య ఉద్యమాలను తమ నివాసం నుంచి నడిపామన్నారు. సాహిత్య సంస్కృతిక ఉద్యమాలకు ఎంతో చేయూతనిచ్చిన నరసింహయ్య గ ఆశయాలకు పునరంకితం అవుతామన్నారు. సాహితీప్రవంతి ఆవిర్భావం నుంచి కర్నూలు ప్రధానకేంద్రంగా సాహిత్య ఉద్యమం కొనసాగిందని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన లలిత కళాసమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ సాహితీ ప్రవంతి కార్యాలయం సాహిత్య సాంస్కృతిక కేంద్రంగా విరజిల్లాలని ఆకాంక్షించారు. ప్రముఖ నవలా రచయిత అజీజ్ మాట్లాడుతూ చతురిక నవల కర్నూలు సాహిత్య చరిత్రను మలుపు తిప్పుతుందని గొప్ప పరిశోధనా గ్రంథం అవుతుందన్నారు. చరిత్రకారుల కందని ఈ నవల సాహిత్య చరిత్రలో ఒక పుటను సంపాదించుకుంటుందని, దీన్ని తెలకపల్లి రవి సేకరించి కూర్పు చేయడం గొప్ప పరిశోధనకు నిదర్శనమన్నారు.సాహితీప్రవంతి నాయకురాలు, రచయిత్రి నాగమణి మాట్లాడుతూ కామ్రేడ్ తెలకపల్లి నరసింహయ్య గారి ఆశయాలకు అనుగుణంగా ఈ కార్యాలయం కొనసాగుతుందని, ఆయన ఆశయాలను తీసుకెళ్లడంలో తామందరం కృషి చేస్తామన్నారు. సభాధ్యక్షులు కెంగార మోహన్ మాట్లాడుతూ ప్రాచీనసాహిత్య ఆవిర్భావం నుంచి కర్నూలు జిల్లాకు విశిష్టమైన స్థానం ఉందని తొలి తెలుగుపదం నాగబు కంటే ముందు అంధిర లోకం అనే మాట కన్నమడకల శాసనంలో లభించిందని అన్నారు. కానీ సాహిత్యకారులు మాత్రం కర్నూలుకు విశిష్టస్థానం కల్పించలేదని అన్నారు. తొలి తెలుగు నవలగా పేర్కొంటున్న కందుకూరి రాజశేఖరచరిత్ర కంటే ముందు కర్నూల్లో నవల ఆవిర్భవించిందని అన్నారు. సాహితీ ప్రవంతి రాష్ట్రకార్యదర్శి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ ఈ నివాసానికి తనకు 45 సంవత్సరాల అనుబంధం ఉందని ఇక్కడి నుండి ఉద్యమాలను సాహిత్య ఉద్యమాలను నడిపామని సాహితీప్రవంతి కంటే ముందు దేశాభిమాని పేరుతో ఈ ఇంటి నుంచి కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. తిరిగి ఇక్కడ సాహితీప్రవంతి ప్రాంతీయకార్యాలయం ఏర్పాటు చేసుకోవడం కామ్రేడ్ టిఎన్ గారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే అని అన్నారు. తెలకపల్లిహరి మాట్లాడుతూ ఉద్యమాలకు తమ కుటుంబం ఎప్పటికీ బాసటగా ఉంటుందని అన్నారు. సభలో విరసం నాయకులు పాణి, నాగేశ్వరాచారి, రాయలసీమ ప్రచురణల సంపాదకులు మారుతీపౌరోహితం, ఇనాయతుల్ల, కవులు సయ్యద్ జహీర్ అహ్మద్, ఆద్య మెడికల్స్ అధినేత ఏవీ రెడ్డి, సాహితీ ప్రవంతి కర్నూలు జిల్లా గౌరవాధ్యక్షులు యంపీ బసవరాజు జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆవుల బసప్ప, ఆవుల చక్రపాణియాదవ్, నగరాధ్యక్షులు విజయులు తనగల, ప్రధాన కార్యదర్శి అయ్యన్న, నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసమూర్తి,నీలంవెంకటేశ్వర్లు కవులు పార్వతయ్య, రేవుల శ్రీనివాసులు, మునిస్వామి, బోయ మండ్ల శేఖర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# హిందూపూర్ జిల్లా గా ప్రకటించండి

## - కొత్తూరు సత్యం



**కర్నూలు ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్):** హిందూపూర్ జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాయలసీమ రాష్ట్ర ఉద్యమ నాయకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ దత్తపుత్రుడు స్వర్గీయ ఎన్టీఆర్ ఆయన పిలుపు ఓ నవ్యోపదేశం , ఆయన పలుకు ఒక సంచలనం, ఆయన మాట ఓ తూటా, ఆయన సందేశం ఒక స్ఫూర్తి ,అలాంటి నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన తెలిపారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఎన్టీఆర్ను హిందూపూర్ ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించారని ఆయన వంశీయులను నేటికీ గెలిపిస్తూ ఉన్నారని ఆయన తెలిపారు. అటువంటి నియోజకవర్గం ఎందుకు జిల్లాగా ప్రకటించడం లేదని ఆయన ప్రశ్నించారు. విప్లవాత్మక మార్పులు చూపించారని, తప్పుడు వాగ్దానాలు, తప్పించుకునే దారిని ఆయన పాలనలో ఏనాడు చూడలేదు అన్నారు .రాయలసీమ ప్రాంతంలో కరువును దృష్టిలో పెట్టుకుని అనేక ప్రాజెక్టులను చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అటువంటి మహానీయుడు ఎన్టీఆర్ ను అభిమానించే హిందూపూర్ ను వెంటనే ప్రభుత్వం జిల్లాగా ప్రకటించాలని ప్రస్తుతమున్న 8 జిల్లాలతో పాటు హిందూపూర్ తో కలిపితే తొమ్మిది జిల్లాలు ఏర్పాటు అయితే రాయలసీమ నిజంగా రతనాలసీమగా మారుతుంది అన్నారు. ఉమ్మడి జిల్లా కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతం లో ఉన్న అనేక కుటుంబాలు వలస బాట పట్టడం బాధాకర విషయం అన్నారు. ఈనాటికి గుంటూరు ,కర్ణాటక , తెలంగాణ రాష్ట్రాలలో బతుకుతెరువు కోసం వెళ్తున్నారని వీరితో పాటు వారి సంతతి కూడా వలస బాట పట్టడం వల్ల చదువుకు దూరంగా ఉండిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పరిసరాల పరిశుభ్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

**- నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు - అట్టహాసంగా స్వచ్ఛ ఆంధ్ర -ఆ స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం**








**కర్నూలు ప్రతినిధి జనవరి18 (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో స్వచ్ఛతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం సి.క్యాంపు కూడలిలో నగరపాలక సంస్థ అధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్‌తో పాటు పోలీసు రెండోవ బెటాలియన్ డిఎస్పీ మాహాబూబ్ బాష, పర్యావరణ నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిశోర్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా సి.క్యాంపు కూడలిలో మానవహారం నిర్వహించి, అందరిచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వ్యాపారులకు అవగాహన కల్పించారు. అలాగే బి.క్యాంపు పాకెట్ పార్కులో స్వచ్ఛత పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో ప్రతి నెలా మూడోవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని సానిటరీ డివిజన్లలో శనివారం అట్టహాసంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్లడించారు. వ్యాపారులు తమ దుకాణాల వద్ద తప్పనిసరిగా చెత్తా కుండీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో 100% శాతం ఇంటింటి చెత్తా సేకరణ జరుగుతుందని, ప్రజలు ఎక్కడపడితే అక్కడ ఇంటి చెత్తా వేయకుండా, నగరపాలక వాహనాలకే అప్పగించాలని పేర్కొన్నారు. చెత్తా కుప్పలు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు, స్వచ్ఛ కర్నూలు సాధనకు నగర ప్రజలంతా సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుధ్య తనిఖీదారులు అనిల్ కుమార్, హుస్సేన్, ఆర్.రాజు, రమేష్, వలి, మునిస్వామి, లోకేష్, ఆంజనేయులు గౌడ్, మల్లికార్జున, శానిటేషన్ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయ పాల డైరీ ఛైర్మన్ పదవి ఒకే కుటుంబానికేనా

**-40 ఏళ్లుగా ఎస్సీ ఎస్టీ, బిసి లకు. మైనార్టీలకు లేరా**

**-40 ఏళ్ల గా కుటుంబ పాలన లో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి**




**నంద్యాల జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లాలోని విజయ డైరీలో గత 40 ఏళ్లుగా ఉన్నత వర్గాలకే కుటుంబ పాలనగా చైర్మన్ పదవి వరిస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అణగారిన వర్గాలకు మొండి చెయ్యి చూపుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఆరోపించారు.

నంద్యాల పట్టణ సిపిఐ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్, సిపిఐ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. కాంగ్రెస్ నంద్యాల నియోజకవర్గ బాధ్యుడు సీ. పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 1983లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విజయ పాల డైరీ ని స్థాపించి ఏర్పాటు చేశారని అప్పటినుండి నేటి వరకు ఒకే కుటుంబ పాలనగా ఒకే వర్గానికి చెందిన వారికి పదవి దక్కుతుందని ఒక వర్గం గొడవ సృష్టించడంతో డైరెక్టర్ల ఎన్నికలను వాయిదా వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని డిఫాల్ట్ గా ప్రకటించినందున ఆయన వర్గీయులు ఎన్నికను అడ్డుకోవడం చూస్తుంటే భూమా విఖ్యాత్ రెడ్డి వర్సెస్ ఎస్వీ జగన్మోహన్ రెడ్డి మాదిరిగా మారిపోయాయని వారన్నారు. జగత్ విఖ్యాత్ రెడ్డి గాని వారి మేనమామ , జగన్మోహన్ రెడ్డి గాని పాల ఉత్పత్తిదారులు కాదని కేవలం పార్టీల సపోర్టుతోనే చైర్మన్ పదవికి పోటీ పడుతున్నారని అన్నారు.

విజయపాల డైరీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారని ఈ ఆరోపణలపై ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అలాగే గత 40 సంవత్సరాలుగా డైరీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏ ప్రభుత్వంలోనూ ఎస్సీ ఎస్సీ బీసీలకు దక్కలేదని ఇప్పటికైనా వారికి చైర్మన్ పదవి దక్కేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు.

న్యాయశాఖ మంత్రి ఎన్.ఎండి. ఫారుక్ ఇలాఖాలోనే ఎన్నికలు వాయిదా పడ్డాయి అంటే అర్థం చేసుకోవచ్చన్నారు. ఇద్దరు మంత్రులు ఉన్న జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగకపోవడం శోచనీయమన్నారు.

ఇప్పటికైనా మంత్రులు కలెక్టర్ జోక్యం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని వారు కోరారు. త్వరలో అన్ని పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి విజయ పాల డైరీ ని సందర్శిస్తామని పై నాయకులు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో బీసీల అభివృద్ధి

**నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్. రుద్రకోటి సదాశివ**



**కర్నూలు ప్రతినిధి జనవరి18 (రిపబ్లిక్ న్యూస్):** తెలుగు దేశం పార్టీ లోనే బీసీలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ కర్నూలు లో అన్నారు. త్యాగరాజు జయంతి సందర్భంగా ఆయన కర్నూలు పర్యటనకు వచ్చి నగరంలోని ఓ హోటల్లో నాయి బ్రాహ్మణ సంఘల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ హాయంలో నాయి బ్రాహ్మణులకు ఫెడరేషన్ ఏర్పాటు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫెడరేషన్ ను కార్పోరేషన్ గా మార్చి రుణాలు ఇచ్చారన్నారు. 90 శాతం సబ్సిడీ తో పనిముట్లు ఇచ్చారన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి 52 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కరూపాయి నిధులు కేటాయించలేదన్నారు. అధికార పదవులు వారి సామాజిక వర్గానికి ఇచ్చి అలంకార పదవులు బీసీలకు ఇచ్చారని సదాశివ విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలకమైన పదవులను బీసీలకు కేటాయించారని తెలిపారు. ఈకార్యక్రమంలో సదాశివ తో పాటు కార్పోరేషన్ డైరెక్టర్ విజయ్ కుమార్, పెద్ద స్వాములు, పర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విలు విద్య రాష్ట్ర స్థాయి పోటీ లో రానించాలి

## డాక్టర్ వాసు రెడ్డి



**కర్నూలు ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్ ):** స్థానిక డి. స్. సి. ఔట్ డోర్ స్టేడియం నందు సంక్రాతి సెలవు దినాలలో విలు విద్య శిక్షణ శిబిరం లో పాల్గున్న క్రీడాకారులకు మెడల్స్ ప్రశంస పత్రాలు అందచేసిన డాక్టర్ వాసురెడ్డి వి. ఆర్. హాస్పిటల్ అధినేత. క్రీడాకారులను ఉద్దే సి స్తు విలు వి ద్య లో ఎక్కాగ్రత్త తో ఆడి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, ఆడాలని సూచించారు. అనంతరం వ్యక్తి గత మెడల్స్, ప్రశంస పత్రాలు అందచేశారు.

**గెలుపొందిన క్రీడాకారులు :**

**అండ్ ర్ 8:** చాణిక్య, తన్విత, అనిరుద్ ,ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు

**అండ్ ర్ 10:**యొక్షిత్, ప్రిన్స్, సుమీద **అండర్ 12:** అరుణ్ సాత్విక్, గుణీత్, ఆదిత్య

**అండర్ 14:**విశ్వావాస్క్, యశస్విని **అండర్ 17:**ప్రణవ్ సాయి రావు జయశంకర్, లక్ష్మి నారాయణ, ఆర్యన్,**అండర్ 18:**చిత్ర, వర్షిత్ రెడ్డి, రాథోడ్, దివ్య. ఈ కార్యక్రమం లో జిల్లా విలు విద్య సంగం కార్య దర్శి కాటేపోగు నాగారత్నమయ్య, చరణ్, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడులో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం









పాములపాడు జనవరి-18 (రిపబ్లిక్ న్యూస్):- ఈ రోజు మండల కేంద్రంమైన పాములపాడులో ఎంపీడీవో-ఎన్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి-ఏంఎన్ వి.రాజు, మండల డిప్యూటీ తహాసిల్దార్ పఠాన్ బాబు, గ్రామ సర్పంచ్ ఏం.భాగ్యమ్మ, వెలుగు ఏపీఎం- ఏ.ఉమామహేశ్వరి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో-విమలమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ జి. మల్లికార్జున లు అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది కలిసి ఎంపీడీవో కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛభారత్ గురించి ప్రజలందరితో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపును మనమందరం అందుకుందామని, ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛంద దినోత్సవంగా పాటించి, మనందరి మంచి ఆలోచన కొరకు, ఆరోగ్యవంతమైన శరీరము కొరకు, స్వచ్ఛమైన వాతావరణం ఉండే విధంగా, మన ఇంటి దగ్గర, మన పరిసరాలలో, మనం పని చేసే చోట శుభ్రతతో పెట్టుకుందామని, మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కనుక ప్రజలారా రండి స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో ప్రభుత్వానికి మనమందరం సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం అందరూ కలిసి కేజీ రోడ్డుపై, హెల్త్ సబ్ సెంటర్ దగ్గర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర శ్రమదాన కార్యక్రమంతో చెత్తాచెదారాన్ని ఊడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్స్పెక్టర్-డి.ఖాజాబీ, జూనియర్ అసిస్టెంట్ టీ.మహేష్, గ్రామ రెవెన్యూ అధికారులు ఎస్.బి.కలిముల్లా, యమ్మని.శివన్న, నాగలూటి. రాముడు, గిత్త.శ్రీనివాసులు, తెలుగు పురంధరుడు, పాములపాడు గ్రామ కార్యదర్శి పి.నాగశేషులు, గ్రామ రెవెన్యూ సహాయకులు శేఖర్, లింగస్వామి, వెలుగు సిసి-వి కృష్ణారెడ్డి, ఎంజిఎన్ఆర్ఈజీఎస్ టిఏ- ఫయాజ్, బుక్ కీపర్లు నాగమణి, భాస్కర్, పరమేష్, అంగన్వాడీ వర్కర్లు శివలక్ష్మి, నాగమణి, నాగమద్దమ్మ, నాగమ్మ, చెన్నమ్మ, సచివాలయ ఏఎన్ఎం-పుల్లమ్మ,ఆశ వర్కర్లు మొగిలిశ్వరమ్మ, వెంగమ్మ, విజయకుమారి, దేవమణి, పొదుపు లక్ష్మీ మహిళలు,మండల అధికారులు, ఐసిడిఎస్, అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, ఆశ వర్కర్లు మెడికల్ ఆఫీసర్లు-చిరంజీవి, ఫార్మసిస్టు- మూసా సలాం, నాయకులు ఏం. రాజశేఖర్, ఇస్కాల-ఎం.జాన్ బాబు, రెవిన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో
# రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని సిపిఐ డిమాండ్

కర్నూలు ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్) సిపిఐ పార్టీ కార్యాలయంలో ఈరోజు 11 గంటలకు విలేకరుల సమావేశం జరిగినది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే జగన్నాథం గారు సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడసిపిఐ నగర సహాయ కార్యదర్శులు మహేష్ శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు బిసన్నవిలేకరుల సమావేశంలో పాల్గొన్నారు కామ్రేడ్ జగన్నాథం మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాట ఫలితంగానే నిన్న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం లో గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇవ్వాలని పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని క్యాబినెట్ ఆమోదం తెలిపిన దానికి సిపిఐ పార్టీగా హర్షం వ్యక్తం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు పెట్టడం సరైనది కాదు ఎన్నికల ముందు ఎవరికైతే ఇల్లు లేదో వారికి ఇంటి స్థలం ఇచ్చి నీటి నిర్మాణానికి రుణం మంజూరు చేస్తామని అని ఎన్నికల ప్రచారంలో చెప్పి ఓట్లు వేయించుకొని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డు ఉండాలి ఐదు ఎకరాల లోపు మెట్ట భూమి ఉండాలి. రెండున్నర ఎకరాలు మాగాని భూమి ఉండాలి రేషన్ కార్డు ఉండాలి ఆధార్ కార్డు ఉండాలి అని చెప్పి నిబంధనలు పెట్టడం సరైనది కాదు రేషన్ కార్డులు ప్రభుత్వాలు ఇవ్వక దాదాపుగా 15 సంవత్సరాలు అవుతుంది అప్పటి ప్రభుత్వాలు మంజూరు చేశాయి రేషన్ కార్డు పొందిన కుటుంబాల వారి పిల్లలు పెరిగి పెద్దయి పెళ్లిళ్లు చేసుకుని వేరు కాపురం పెట్టి ఇంటి బాడుగలు కట్టుకోలేక




ఇబ్బందులు పడతా ఉన్నారు అలాంటి వారిని ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందో తెలియజేయాలి. ఇంటి రుణము తీసుకుంటే ఇంటి స్థలం లేదు అనడం సరైన విధానం కాదు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ కొత్తరేషన్ కార్డులు మంజూరు చేసి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని జగనన్న కాలనీ పేరు మీద స్థలాలు పొందిన లబ్ధిదారులకు అప్పటి ప్రభుత్వం ఒక్కసెంటు మాత్రమే ఇచ్చినది అలాంటి వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం సవరణ చేసి ఒక్కొక్కరికి రెండు సెంట్లు జగనన్న కాలనీవాసులు కూడా ఇవ్వాలని కర్నూలు నగరంలో సొంత ఇల్లు లేక వేలమంది ఇంటి అద్దెలు కట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు వారి కి సొంత ఇల్లు దక్కాలని సిపిఐ పార్టీగా డిసెంబర్ 18 వ తారీఖున కలెక్టర్ ఆఫీస్ నందు దాదాపు 5 వేల మందితో మహాధర్నా చేయడం జరిగినది ఆ ధర్నా కార్యక్రమం కి స్పెషల్ కలెక్టర్ వచ్చి ప్రతి ఒక్కరికి కూడా ఇంటి స్థలం వచ్చేటట్టు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పిస్తామని హామీ ఇచ్చాడు అలాగే సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల రెండవ తేదీ నుంచి 10వ తేదీ దాకా సచివాలయంలో అర్జీలు సమర్పించి అర్జీలు ఇచ్చిన వారందరితో దాదాపుగా ఆరు రోజులపాటు కర్నూలు నగర ధర్నా చౌక్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది ఇంటి స్థలం లేని వారందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగింది దాంట్లో భాగంగానే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు స్థలాలు ఇస్తామని క్యాబినెట్ ఆమోదం తెలిపింది ఆమోదం తెలపడమే కాదు కార్యచరణ మొదలుపెట్టాలి హౌసింగ్ రుణ%శీ% కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో బడ్జెట్ కేటాయించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# స్వచ్ఛ్ ఆంధ్ర...స్వచ్ఛ దివస్ పై ర్యాలీ.




**వెలుగోడు జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:** వెలుగోడు పట్టణ మండల పరిషత్ కార్యాలయం నుండి శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ను పురస్కరించుకొని అధికారులు సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు మన గ్రామాన్ని మన మండలాన్ని . శుభ్రంగా ఉంచుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ, తాసిల్దార్ కార్యాలయం పరిసరాలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల జైపాల్, ఏవో నరసింహారెడ్డి, మోతుక్కూర్ సుధాకర్ రెడ్డి, టిడిపి ఖలీల్, కార్యదర్శి సుంకన్న, పరిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

# అబ్బాయి మిస్సింగ్

కర్నూలు ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్)
అబ్బాయి పేరు: బోయ చరణ్ వయస్సు :5 సంవత్సరాలు తండ్రి: రామాంజితల్లి: నాగవేణి నిన్నటి నుండి అనగా 17.01.2025 సాయంత్రం నుండి కనిపించటం లేదుఏమ్మిగనూరు జాతర లో నిన్నటి దినము వాళ్ళ అమ్మ జాతర కు వెళ్ళినదని తెలుసుకుని ఎవరికీ చెప్పకుండా వాళ్ళ అమ్మకోసం అని అలా వెళ్ళినాడుతిరిగి రాలేదు అని ఈ దినము 18.01.2025 న పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసినారు. **దయచేసి ఈ అబ్బాయి ఆచూకీ తెలిసిన వారు క్రింది నంబర్స్ కు సమాచారము తెలియ చేయగలరు**
**ఎమ్మిగనూరు, సి ఐ 9121101045**
**ఎమ్మిగనూరు, ఎస్ ఐ9121101147**



# కర్నూలు మార్కెట్ యార్డులో
# స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్



**కర్నూలు ప్రతినిధి జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్):** ఈరోజు కర్నూలు మార్కెట్ యార్డు నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ మార్కెట్ కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం నందు కార్యాలయపు సిబ్బంది అందరు పాల్గోని యార్డును శుభ్రపరచడమైనది. అనంతరమ్ యార్డు కార్యదర్శి శ్రీమతి జయలక్ష్మి సిబ్బంది అందరిచేత ప్రతి రోజు తమ వంతుగా యార్డును శుభంగా ఉంచుటకు ప్రతిజ్ఞ చేయించారు.

# సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్ళు :అమీర్ హజ

## ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు.

### ఎన్టీఆర్ కు కు భారతరత్న ప్రధానం చేయాలి.

**వెలుగోడు జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:** 'సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది, నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అవార్డు గ్రహీత అమీర్ హంజా అన్నారు. శనివారం నాడు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు. అన్నారపు శశి రెడ్డి, మండల శంకర్ రెడ్డి, డాక్టర్ జాకీర్ హుస్సేన్ ,ఖలీల్ ఖాన్ లు



మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది అని.స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త అని నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని కి నివాళులు అర్పించవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు . తెలుగు గంగ జలాశయాన్ని తీసుకొని వచ్చి రాయలసీమ రైతాంగాన్ని ఆదుకున్నారన్నారు.రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు ,పక్కా గృహాల నిర్మాణం, సామాజిక పెన్షన్లు ప్రవేశపెట్టిన ఘనత నందమూరి తారక రామారావుకి దక్కిందన్నారు. నందమూరి తారక రామారావు రాష్ట్రానికి దేశానికి అందించిన సేవలను దృష్టిలో ఉంచుకొని భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్ ,నల్ల కాలువ కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ అభిమానులు, ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహానేత ఎన్టీఆర్

- సినీ, రాజకీయ రంగాల్లో ఓ వెలుగు వెలిగిన మహోన్నత వ్యక్తి
- పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి
- రైతుల అభివృద్ధి ధ్యేయంగా ప్రణాళికలు



మహానంది, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్): తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహోన్నత వ్యక్తి పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ సినీ రాజకీయ రంగంలో వెలుగు వెలిగిన నందమూరి తారక రామారావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం మహానంది మండలంలో ఘనంగా నిర్వహించారు. మహానంది తెలుగు గంగ కాలువ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు. తెలుగు దేశం మండల క్లస్టర్ ఇంచార్జ్ నరాల మౌళీశ్వర రెడ్డి మాట్లాడుతూ కొత్తగా రాజకీయాల్లోకి రావాలని అడుగులు వేస్తున్న యువతకు ఎన్టీఆర్ ఒక మార్గదర్శి అని, వారి ఆశయాలు, ఆలోచనలు ఎప్పుడు ప్రజల అభివృద్ధికే అని ఆయన అన్నారు. అలాగే, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి యువతరం ముందు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త, ఆర్యవైశ్య సంఘం యువ నాయకులు గంగిశెట్టి మల్లికార్జున రావు, తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ క్రాంతి కుమార్ యాదవ్, మండల యువ నాయకులు తమ్మడపల్లె శ్యామల జనార్దన్ రెడ్డి, శ్రీనగరం హరిశ్చంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ చింతం రాముడు, రంగస్వామి, బుక్కాపురం నాగరాజు, మహానంది సుదర్శన్ రెడ్డి , చిన్న కాశయ్య, పాశం వెంకటరాజు, హరి ప్రసాద్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, తెలుగుదేశం నాయకులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

## : బ్రాహ్మణ కొట్కూర్ ఎస్ ఐ తిరుపాలు

నందికొట్కూరు జనవరి18, (రిపబ్లిక్ న్యూస్) : ట్రాక్టర్లలో అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపాలు హెచ్చరించారు. శనివారం నంద్యాల జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కర్నూల్ గుంటూరు రహదారిలో బ్రాహ్మణ కొట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఎస్ఐ తిరుపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా రాయల్టీ చెల్లించకుండా , అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశామన్నారు. ఎస్ ఐ తో పాటు హెడ్ కానిస్టేబుల్ రమణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహానందిలో కొనసాగుతున్న భక్తజన సందడి



మహానంది, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్):వీకెండ్ కావడంతో పాటు సంక్రాంతి సెలవులు ఉండడంతో శనివారం మహానంది ఆలయంలో భక్తుల సందడి కొనసాగింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం స్వామి, అమ్మవారికి స్థానిక అభిషేకం, కుంకుమార్చన, అష్టవిధ మహా మంగళ హారతులు, మంత్రపుష్పం పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు ముందుగా కోనేరుల్లో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు రద్దీ యధావిధిగా కొనసాగింది.

# నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జావలి




నంద్యాల క్రైం, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీగా జావలి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2022 బ్యాచ్ ఐపీఎస్, నాకిది ఫస్ట్ సబ్ డివిజన్ అని నంద్యాల జిల్లాకు రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎస్‌డిపిఓగా నా పరిధిలో నేను లా అండ్ ఆర్డర్‌ను మెయింటైన్ చేయడం అలాగే క్రైమ్ కంట్రోల్‌కి నేను కృషి చేస్తానని తెలిపారు. ఒక ఉమెన్ ఆఫీసర్‌గా మహిళల సేఫ్టీ అనేది కూడా నాకొక కీ ప్రియారిటీగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ప్రజలు ఎప్పుడైనా సరే వారికి ఏ సమస్య వచ్చినా వాళ్ళు అప్రోచ్ అవ్వచ్చు. మా నుంచి క్విక్‌గా,ప్రామ్ప్ట్‌గా రెస్పాన్స్ ఉండేలాగా చూసుకునే బాధ్యత నాది అని తెలియజేశారు. మీడియా వారు గానీ,ప్రజలు గానీ మీకెటువంటి సమాచారం క్రైమ్ గురించి తెలిసినా మాకు సమాచారం అందించాలని ఏఎస్పీ జావలి కోరారు. మీడియా వారికి రిక్వెస్ట్ ఏంటంటే మీకు ప్రజలను అవేర్నెస్ చేయడంలో మీది ముఖ్యమైన రోల్.. కాబట్టి ఆ రకంగా కుడా మీరు మాకు హెల్ప్ చేయాలని కోరారు.

# ఆలయ పరిసరాలను సుందరంగా తీర్చి దిద్దుతాం



మహానంది, జనవరి 18, (రిపబ్లిక్ న్యూస్):
మహానంది ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మహానంది దేవస్థానం ప్రాంగణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈవో శ్రీనివాస రెడ్డి పొరకను చేతబట్టి ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహానంది ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ పరిసరాలు సుందరంగా కనిపించేలా సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ ప్రాంగణంలో నిత్యం పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలన్నారు. పరిసరాలు బాగుంటేనే స్థానికులు, భక్తులు హర్షిస్తారని అన్నారు. కార్యక్రమంలో మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున, మండల టిడిపి క్లస్టర్ ఇన్చార్జి నరాల మౌళీశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాజు, టిడిపి నాయకులు,ఆలయ ఏఈఓ ఎరమల మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.




# స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే: కొల్లు రవీంద్ర




మచిలీపట్నంజనవరి 18 రిపబ్లిక్ న్యూస్:'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర మైన్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని శనివారం కృష్ణాజిల్లా మచిలీపట్నంలో మంత్రి ప్రారంభించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ బండి రామకృష్ణతో కలిసి మాచవరం బీసీ హాస్టల్ వద్ద మొక్కలు నాటారు. అనంతరం చీపుర్లు చేతబట్టి రోడ్లను ఊడ్చారు. అలాగే పరిసరాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంభమేళాలలో జనసందోహం

## పుణ్యస్నానం ఆచరించిన రాజనాథ్ సింగ్

ప్రయాగ్‌రాజ్,జనవరి 18 రిపబ్లిక్ న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న 'మహాకుంభ్ మేళా'లో జనసందోహం పెరుగుతోంది. ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. సాధులు, సంతులు, విదేశీ భక్తులు భారీగా తరలి వస్తున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారంనాడు కుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యుమున, సరస్వతీ నదుల
సంగమమైన త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు. గంగా హారతిలో పాల్గొన్నారు. గత ఆరు రోజులుగా జరుగుతున్న ఈ మహోత్సవంలో ఇంతవరకూ దేశ, విదేశాలకు చెందిన 7.3 కోట్ల మందికి పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.మహాకుంభోత్సవం పాల్గొనడం భగవంతుడు తనకు ఇచ్చిన అవకాశం భావిస్తున్నట్టు రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'భగవంతుడు నాకీ మహదవకాశం ఇచ్చారు. ఈరోజు సంగమంలో స్నానం చేశాను. జీవితం ధన్యమైందని అనిపించింది. సనానత ధర్మ ఆధ్యాత్మిక అనుభవానికి, భారతీయ సంస్కృతికి ప్రతీక ఈ ఉత్సవం. సామాజిక సామరస్యత, సనాతన ధర్మ ఆధ్యాత్మికత, శాస్త్రీయతలను గంగా, యమునా, సరస్వతి సంగమం చాటుచెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా విశేషంగా పాల్గొంటున్న ఈ అతిపెద్ద ఉత్సవాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను అభినందించి తీరాలి. ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు' అని ఆయన చెప్పారు.ఞాజ్‌నాథ్ సింగ్ వెంట బీజేపీ ఎంపీ సుధాన్షు త్రివేది, పలువురుపార్టీ నేతలు మహాకుంభ్‌లో పాల్గొన్నారు. ఈ మహోత్సవాలకు 45 కోట్ల మంది వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనాగా ఉంది. తొల రెండు రోజుల్లో 5.20 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు.

# ఈనెల 25 వ తేదీ దివ్యాంగుల క్రీడా పోటీలు

**ఎన్జీవోస్ కాలనీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో ఎంపిక .ఎంపికైన వారు ఈనెల 30వ తేదీ గుంటూరులో రాష్ట్రస్థాయి పోటీల లో అవకాశం**

**నంద్యాల జనవరి 18 (రిపబ్లిక్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహణలో ఈనెల 25 వ తేదీ, శనివారం స్థానిక ఎన్జీవోస్ కాలనీలో ఉన్న శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో నంద్యాల ప్రాంత దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. శనివారం స్థానిక దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన




**వివరాలు తెలియజేస్తున్న డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య., కార్యవర్గ సభ్యులు**

పాత్రికేయ సమావేశంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ, ఎం.పీ.వి.రమణయ్య వివరాలు తెలియజేశారు. ఈ పోటీలలో ఎంపికైన వారు ఈనెల 30 వ తేదీ గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో పాల్గొంటారు. ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడా పోటీలలో 100, 200,400, 1500 మీటర్ల పరుగు పందాలు, హై జంప్, లాంగ్ జంప్, జావలిన్, షాట్ పుట్, త్రో బాల్, డిస్కస్ త్రో అంశాలలో పోటీలు నిర్వహిస్తారు. శారీరక, మానసిక, కంటి చూపు దివ్యాంగులు, మరుగుజ్జు దివ్యాంగులు ఈ పోటీలలో పాల్గొనవచ్చు. వివిధ వైకల్య క్యాటగిరిలలో ఈ పోటీలు ఉంటాయి. నంద్యాల జిల్లాలో ఉన్న ఆసక్తిగల దివ్యాంగ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనవలసిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నాం.
ఎటువంటి ఎంట్రీ ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు. ఎంపికైన వారిని పారా స్పోర్ట్స్ సంఘం తరఫున పంపించడం జరుగుతుంది.పాత్రికేయ సమావేశంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, సంయుక్త కార్యదర్శి మధు కుమార్, కోశాధికారి ఆలా మధు, కార్యవర్గ సభ్యులు వెంకటరావు, కళ్యాణి, వీరభరతుడు పాల్గొన్నారు.

# మంచు ఫ్యామిలీలోతగ్గని మంటలు

**మంచు మనోజ్‌పై మోహన్‌బాబు ఫిర్యాదు - కలెక్టర్‌ను కలిసిన మనోజ్**

**హైదరాబాద్,జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:** మంచు ఫ్యామిలీలో మంటలు తగ్గేలా కనిపించడం లేదు. రోజుకో అంశంపై మంచు కుటుంబంలో గొడవలు బయటపడుతూనే ఉన్నాయి. ఇటీవల తిరుపతిలో మోహన్ బాబు కాలేజ్ వద్ద వివాదం గురించి మరువక ముందే మంచు ఫ్యామిలీలో మరో వివాదం తెరపైకి వచ్చింది. ఆస్తులకు సంబంధించి మోహన్‌బాబు మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. తన ఆస్తుల్లో ఉన్న అందర్నీ వెకేట్ చేయించాలంటూ జిల్లా మెజిస్ట్రేట్‌కు మంచు మోహన్ బాబు ఫిర్యాదు చేశారు. జల్‌పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఆస్తిలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేయించి, తనకు అప్పగించాలని మోహన్ బాబు కోరారు. గత కొన్ని రోజులుగా మోహన్ బాబు తిరుపతిలోనే ఉంటున్న విషయం తెలిసిందే. జల్‌పల్లిలోని ఇంట్లో మంచు మనోజ్ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందించారు. పోలీసుల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్న కలెక్టర్.. జల్‌పల్లిలో ఇంటిలో ఉంటున్న మంచు మనోజ్‌కు నోటీసు ఇచ్చారు. ఈ క్రమంలో తన అన్న మంచు విష్ణును ఉద్దేశిస్తూ మంచు మనోజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇన్ని రోజులు జరుగుతున్న వివాదలకు తెర వేసే విధంగా మనోజ్ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. 'రండి ఇద్దరం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నేను ఒక్కడినే వస్తాను ఏ ప్లేస్ కైనా వస్తాను. ఎవర్నో అడ్డం పెట్టుకొని మాట్లాడాల్సిన అవసరం నాకు లేదు. నాన్నని, మహిళ, సిబ్బందిని అడ్డం పెట్టుకొని మాట్లాడవలసిన అవసరం లేదు. మన వద్ద ఉన్న సమస్యని ఒక పరిష్కారం తీసుకొని వద్దాం. ఆరోగ్యకరమైన వాతావరణంలో చర్చలు జరుపుకుందాం' అంటూ మనోజ్ ట్వీట్ చేశారు. అయితే మనోజ్ ట్వీట్ చేసిన కొన్ని గంటల్లోనే మోహన్ బాబు ఈ విధంగా ఫిర్యాదు చేయడం



ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అసలు మంచు కుటుంబంలో గొడవలు ఎప్పుడు సర్దుమణుగుతాయని అంతా అనుకుంటున్న పరిస్థితి.గత కొన్ని రోజులుగా మంచు ఫ్యామిలీలో గొడవలు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. ముఖ్యంగా మంచు మోహన్‌బాబు, విష్ణు. మనోజ్‌ల మధ్య ఆస్తి తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. భూతగాదాల విషయంలో అదనపు కలెక్టర్‌ను మనోజ్ కలిశారు. కాగా.. జల్‌పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని జిల్లా మెజిస్ట్రేట్‌కు మంచు మోహన్‌బాబు ఫిర్యాదు చేశారు. తన ఆస్తిలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేయించి, తనకు అప్పగించాలని మోహన్ బాబు కోరారు.
గత కొన్ని రోజులుగా మోహన్ బాబు తిరుపతిలోనే ఉంటున్నారు. జల్‌పల్లిలోని ఇంట్లో మంచు మనోజ్ ఫ్యామిలీ నివాసం ఉంటోంది. ఈ క్రమంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదుపై జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న కలెక్టర్ స్పందించారు. పోలీసుల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్న కలెక్టర్.. జల్‌పల్లి ఇంటిలో ఉంటున్న మంచు మనోజ్‌కు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసు మేరకు మంచు మనోజ్.. ఈరోజు అడిషనల్ కలెక్టర్ ముందు విచారణకు హాజరయ్యారు. కొంత సమాచారాన్ని కూడా మంచు మనోజ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో మంచు మనోజ్ మాట్లాడే అవకాశం ఉంది. అయితే జల్‌పల్లి ఘటనతో పాటు ఇటీవల తిరుపతిలో జరిగిన వివాదాలపై మంచు మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ పరస్పరం ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.మోహన్‌బాబు, విష్ణు ఒకటిగా ఉండిగా ఫిర్యాదు చేయగా.. మనోజ్ సింగిలాగే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదులపై పోలీసులు కూడా విచారణ చేశారు. ఇప్పుడు తాజాగా కలెక్టర్ ఇచ్చిన నోటీసులపై మంచు మనోజ్ విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం మనోజ్ విషయంలో కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు.. జల్‌పల్లిలో ఇంటి ఖాళీ చేయిస్తారా లేక మరేదైనా నిర్ణయం తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. అలాగే విచారణ తర్వాత మనోజ్ స్పందన ఏంటి అనేది కూడా ఉత్కంఠగా మారింది.

# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం?

**మరింత సరళతరంగా ఉండేలా చర్యలు పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?**

**న్యూఢిల్లీ,జనవరి 18 రిపబ్లిక్ న్యూస్:**కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు.024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం



ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

# వెంకటేశ్ గారిని చూసి భయపడ్డాను : సంక్రాంతి 'బుల్లిరాజు'!

**'బుల్లిరాజు' పాత్రతో పాప్యులర్ అయిన రేవంత్ వెంకటేశ్ గారు చాలా సరదాగా ఉంటారని వ్యాఖ్య అనిల్ రావిపూడి గారు ఎంకరేజ్ చేశారని వెల్లడి మహేశ్ బాబు గారు మెచ్చుకున్నారంటూ హర్షం**



సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 14వ తేదీన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా విడుదలైంది. తొలి ఆటతోనే హిట్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ సినిమా విడుదలైన తరువాత అందరి నోళ్లలో ఎక్కువగా నానిన పేరు 'బుల్లిరాజు'. ఈ సినిమాలో వెంకటేశ్ పదేళ్ల కొడుకు పాత్ర పేరు 'బుల్లిరాజు'. ఈ పాత్రను మాస్టర్ రేవంత్ పోషించాడు. ఫస్టాఫ్ అంతా కూడా ఈ పాత్రనే పడిపడి నవ్విస్తూ ఉంటుంది. తాజాగా సుమన్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రేవంత్ మాట్లాడుతూ... "మాది భీమవరం దగ్గర 'గణపవరం'... నాకు ఇప్పుడు పదేళ్లు... 5వ క్లాస్ చదువుతున్నాను. నాకు పవన్ కల్యాణ్ గారు అంటే చాలా ఇష్టం. ఒక పొలిటికల్ వీడియోలో అనిల్ రావిపూడిగారు నన్ను చూసి ఈ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. 'మా నాన్నకు వచ్చిందే రెండు స్టెప్పులు...' అనే డైలాగ్ ను ఆడిషన్ లో చెప్పించారు... ఓకే చేశారు. ఈ సినిమా రిలీజ్ తరువాత ఎక్కడికి వెళ్లినా 'బుల్లిరాజు' అని పిలుస్తుంటే చాలా హ్యాపీగా అనిపిస్తోంది" అని అన్నాడు. "తొలిరోజున షూటింగులో వెంకటేశ్ గారిని చూసి భయపడ్డాను... అలవాటు లేని వాతావరణం కావడం వలన కొత్తగా అనిపించింది. కానీ వెంకటేశ్ గారు, అనిల్ రావిపూడి గారు చాలా సరదాగా మాట్లాడుతూ, నాలోని భయం పోగొట్టారు. అప్పటి నుంచి సింగిల్ టేక్ లోనే చేశాను. వెంకటేశ్ గారు నన్ను భోజనానికి పిలిస్తే వెళ్లాను... చాలా బాగా చూసుకున్నారు. మహేశ్ బాబు గారు కబురు చేస్తే వెళ్లాను... నేను చాలా బాగా చేశానని మెచ్చుకున్నారు" అని చెప్పాడు.

# మాడ్ స్క్వేర్.. ఫైనల్ గా అఫీషియల్ డేట్ వచ్చేసింది

మాడ్ బ్లాక్‌బస్టర్ తర్వాత ప్రేక్షకులను మళ్లీ నవ్వుల పంట పండించడానికి సిద్ధమవుతున్న చిత్రం మాడ్ స్క్వేర్. సినిమా మొదటి భాగం విడుదలై ప్రేక్షకులలో మంచి క్రేజ్ అందుకున్న తర్వాత రెండో భాగం ఎలా ఉంటుందో అనే ఉత్కంఠ ఎక్కువగా ఉంది. ఈ సినిమా ఎలాంటి టీజర్ లేకుండానే మంచి క్రేజ్‌ను సంపాదించుకుంది. తాజాగా విడుదలైన పాటలు 'లడ్డూ గాని పెళ్లి' 'స్వాతి రెడ్డి' కూడా టాప్ ట్రెండింగ్ లిస్టులో మోత మోగిస్తుండడం విశేషం. సినిమాలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ కథనాయకులుగా కనిపించనున్నారు. ఇక ఫైనల్ గా మేకర్స్ ఈరోజు అధికారికంగా మాడ్ స్క్వేర్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని మార్చి 29న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది. "మరింత ఫన్ మీ కోసం, మరింత మాడ్‌నెస్ మీ ఊహలకు మించినది" అని మేకర్స్ తెలిపిన మాటలే సినిమాపై ఉన్న అంచనాలను చూపించాయి. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఆయన తన వినూత్న కథన శైలితో కామెడీ ట్రాక్స్ తో ప్రేక్షకులను మళ్లీ మెప్పించడానికి సిద్ధమయ్యారు. భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని సమకూర్చగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ సినిమాకు ఎడిటింగ్ అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. సూర్యదేవర నాగ వంశీ ఈ చిత్రానికి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఇక మాడ్ స్క్వేర్ 2023లో విడుదలైన మాడ్ సినిమా బాక్సాఫీస్ వద్ద ఒక రేంజ్ లో క్లిక్కయ్యింది. అందుకే జెట్ స్పీడ్ లో సీక్వెల్ కూడా రెడీ చేసేశారు. ఫస్ట్ పార్ట్ లో ముగ్గురు కాలేజీ స్నేహితుల సాహసాలు, వారి చుట్టూ ఉండే హాస్యాస్పదమైన పరిస్థితుల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తింది. ఇప్పుడు మాడ్ స్క్వేర్ లో వారి పర్సనల్ లైఫ్ స్టైల్ ను చూపించనున్నారు. ముందు భాగాన్ని మించి మరింత వినోదాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదల అవుతుండగా, దీన్ని 2025 వేసవి సీజన్‌లో థియేటర్లలో పెద్ద పండుగగా మార్చాలని మేకర్స్ భావిస్తున్నారు. మరి మాడ్ స్క్వేర్ కామెడీ మళ్లీ అందరి మనసులు గెలుచుకుంటుందా? లేదా అనేది చూడాలి!




# నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్

## : బాలకృష్ణ



నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నిరవాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి

బాలకృష్ణ డాకు మహరాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పబుద్ధి కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకొండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.



# బ్లాక్‌లో మెరిసిన ఎన్టీఆర్-నీల్ హీరోయిన్



'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాలో నిఖిల్‌కు జోడీగా నటించిన ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ లో ఈ అమ్మడికి పెద్ద సినిమాలు ఏమీ పడలేదు. కానీ కన్నడంలో మాత్రం ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తూ వస్తోంది. ముఖ్యంగా ఈ అమ్మడు చేసిన సప్త సాగరాలు దాటి సినిమా రెండు పార్ట్‌లకు మంచి స్పందన దక్కింది. ఆ సినిమా రెండు భాగాలను తెలుగు ప్రేక్షకులు చూసి ఆదరించారు. అందుకే తెలుగులో ఈ అమ్మడు డైరెక్ట్ సినిమా మళ్లీ ఎప్పుడు చేస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు తెలుగులో ఈ అమ్మడు ఎన్టీఆర్‌కి జోడీగా నటించబోతుంది. సప్త సాగరాలు దాటి సినిమాలో నటనతో మెప్పించిన ఈ అమ్మడు అందంతోనూ ఆకట్టుకుంటూ ఉంది. సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లోనే కాకుండా స్కిన్ షోతోనూ ఈ అమ్మడు ఆకట్టుకుంది. పలు సార్లు సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసిన ఈ అమ్మడు ఈసారి సింపుల్ అండ్ స్వీట్ అనిపించే విధంగా బ్లాక్ ఔట్ ఫిట్‌లో సందడి చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు బ్లాక్ ఔట్ ఫిట్‌లో ఈమె అందానికి ఫిదా అవుతున్నారు. బ్లాక్ డ్రెస్ ఈమెకి బాగా సెట్ అయ్యింది. గతంలో షేర్ చేసిన ఫోటోలతో పోల్చితే ఈ ఫోటోలు మరింత ఆకర్షణీయంగా ఉన్నాయంటున్నారు. ఎన్టీఆర్‌తో ఈమె నటించబోతుంది అంటూ నందమూరి ఫ్యాన్స్ ఈ పోటోలను తెగ షేర్ చేస్తున్నారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇటీవలే ఎన్టీఆర్‌తో సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రారంభించాడని, ఈ నెల చివరి వారంలో ఎన్టీఆర్ సైతం షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. అంతే కాకుండా ఎన్టీఆర్ కి జోడీగా రుక్మిణి వసంత్ నటిస్తున్నట్లుగా వస్తున్న వార్తల విషయంలో ఇప్పటి వరకు అటు నుంచి కానీ, ఇటు నుంచి కానీ ఎలాంటి స్పందన రాలేదు. త్వరలోనే ఆ విషయమై అధికారికంగా ప్రకటన వస్తుందేమో చూడాలి.

# శివుని ఆజ్ఞతోనే 'కన్నప్ప' చిత్రం రూపుదిద్దుకుంటోంది: మంచు విష్ణు



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం భారీ ఎత్తున రూపొందుతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. 2025 ఏప్రిల్ 25న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి.

ఇక ఈ మూవీ ప్రమోషన్స్ కు బెంగళూరులో తెర లేచింది. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో మంచు విష్ణు, దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్, సీనియర్ నటుడు శరత్ కుమార్, స్టార్ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా, కన్నడ నిర్మాత రాక్ లైన్ వెంకటేశ్ పాల్గొన్నారు.డైనమిక్ హీరో విష్ణు మంచు మాట్లాడుతూ... "కన్నప్ప ప్రమోషన్స్‌ను కన్నడ నేల నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉంది. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ గారు మొదటి సారిగా కన్నప్ప చిత్రాన్ని చేశారు. ఆ తరువాత శివ రాజ్ కుమార్ గారు కూడా చేశారు. తెలుగులో స్వర్గీయ శ్రీ కృష్ణంరాజు గారు బాపు రమణ దర్శకత్వంలో కన్నప్ప చేశారు. మళ్లీ ఇప్పుడు మేం కన్నప్ప కథను చెప్పబోతోన్నాం. కన్నప్ప ఎవరు? ఆయన కథ ఏంటి? ఆయన చేసిన గొప్ప కార్యాలు ఏంటి? అని ఈ తరానికి క్లియర్‌గా చూపించాలనే ఈ కన్నప్ప సినిమాను చేస్తున్నాం. ముఖేష్ కుమార్ సింగ్ బుల్లితెరపై ఓ లెజెండ్. మహాభారతం సీరియల్‌ను అద్భుతంగా తెరకెక్కించారు. ఇండియా నుంచి టీంను న్యూజిలాండ్‌కు తీసుకెళ్లాం. ఇతర దేశాల నుంచి కూడా టెక్నీషియన్లను తీసుకొచ్చాం. శరత్ కుమార్ గారు సెట్‌కి ఆన్ టైంకి వచ్చేవారు. ప్రభు దేవా అన్న అడిగిన వెంటనే మా ప్రాజెక్ట్ కోసం వచ్చారు. అసలు ఈ కథను అనుకున్నప్పుడు రాక్ లైన్ వెంకటేష్ గారికే ఫోన్ చేసి చెప్పాను. అద్భుతంగా ఉంటుంది చేయ్ అని ధైర్యాన్ని ఇచ్చారు. శివుని ఆజ్ఞతోనే ఈ చిత్రం ప్రారంభమైందని అనిపిస్తుంది. నాకు ఈ కన్నప్ప ఎంతో ప్రత్యేకం. ఆర్ఆర్ అవ్వక ముందే రాక్ లైన్ వెంకటేష్ గారు ఈ మూవీని చూశారు. అద్భుతంగా వచ్చిందని భరోసానిచ్చారు. ఇక ఆ శివుని ఆశీస్సులతో మేం ఏప్రిల్ 25న రాబోతున్నాం" అని వివరించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com